సూర్య
తెలుగు దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
శనివారం | 6 | ఏప్రిల్ | 2024 | పేజీలు : 8



## బాబు జగ్జీవన్ రామ్ జీవితం ఆదర్శనీయం

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ



2 లో







# ఎన్నికలపై సర్వేలు!

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 05, మేజర్ న్యూస్: పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు ఓటమిలపై పలు ఏజన్సీలు సర్వే లు షురు చేశారు. ఉమ్మడి జిల్లాలో రెండు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజల మద్దతు ఎటు వైపు ఉందని ఆరా తీస్తున్నారు. ఎన్నికల్లో ఓటరు నాడి తెలుసుకునేందుకు పలు సంస్థలు సర్వే నిర్వహిస్తున్నాయనే వ్యాఖ్యలు పలువురు వ్యక్తం చేస్తున్నారు.టికెట్ల కేటాయింపుల నుండి పార్టీలు ఆశావహుల పై ప్రజల్లో ఉన్న మద్దతు మిగతా 2లో..

పార్టీ అభ్యర్థుల గెలుపు ఓటమిలపై ఆరా

ప్రజల మద్దతు ఎటు వైపు ఉంది


ఫలితాల అంచనాలో సంస్థలు

## సనాతన ధర్మాన్ని కాపాడు కోవాలి

విశాఖ గాయత్రీ పీఠాధిపతి లలితాదేవి

జూకల్ వెంకటేశ్వర స్వామి ధ్వజరోహణ విగ్రహ ప్రతిష్ఠాపన

8 లో





జోరుగా కొనసాగుతున్న

## మొరం దందా...!

రాత్రింబవళ్లు ట్రాక్టర్ల ద్వారా యదేచ్ఛగా రవాణా

ట్రిప్పుకు రూ.800 నుండి రూ.1000 వరకు అమ్మకాలు

పట్టించుకోని సంబంధిత రెవెన్యూ అధికారులు

మొరం దందాను అరికట్టాలని గ్రామస్తులు, తండావాసుల డిమాండ్

8 లో

## విద్యార్థులకు సంపూర్ణ అభ్యాసం అవసరం

ఈవెంట్‌లలో భాగస్వామ్యం ఎక్కువగా అభ్యాసానికి దారి తీస్తుంది

నిట్ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుద్ధి

గ్రౌండ్గా ప్రారంభమైన స్ప్రింగ్ స్ప్రీ

2 లో





# బాబు జగ్జీవన్ రామ్ జీవితం ఆదర్శనీయం

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 05, మేజర్ న్యూస్ : బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయమని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సిపి అంబర్ కిషోర్ ఝా బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సిపి మాట్లాడుతూ భారత రక్షణ శాఖ మంత్రిగా పని చేసి దేశ శక్తిని ప్రపంచం ముందు ఉంచారని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యుదయానికి అలుపెరుగని కృషి చేసిన సంఘ సంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ అని తెలిపారు. కార్యక్రమంలో డిసిపిలు అబ్దుల్ బారి, రవీందర్, జనగామ ఎస్పీ అంకిత్ కుమార్, అదనపు డిసిపిలు రవి, సంజీవ్ తో పాటు ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఆర్ఐ లు, పోలీస్ అధికారుల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలపై సర్వేలు!

మొదటి పేజీ తరువాయి..

తెలుసుకునేందుకు పలు ఏజెన్సీలతో సర్వే చేపట్టాయనే వ్యాఖ్యలువ్యక్తం అవుతున్నాయి. ఏ పార్టీ గెలుస్తుంది, ప్రజల మద్దతు ఎటు వైపు ఉంది తదితర విషయాలను ఆరా తీస్తున్నారు. అంతేకాకుండా ఎంపి ఎవరైతే బాగుంటుందని, కేంద్రంలో ఏ ప్రభుత్వం ఉంటే బాగుంటుందని ఓటరు నాడీ తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. కొందరు బదులిస్తుండగా, మరి కొందరు దాట వేస్తున్నారు.. దీంతో సర్వే సంస్థలు నేరుగా ఓటర్ల వద్దకే వెళ్లి పలకరిస్తున్నాయి. అయితే ఎన్నికల్లో ఇతర ప్రచార మద్దతుల కంటే సోషల్ మీడియానే ప్రధాన వేదికగా చేసుకుని ప్రచారం కొనసాగించడానికి ఆయా పార్టీలు రంగంలోకి దిగుతున్నాయి. ఏ పార్టీకి గెలుపు అవకాశాలున్నాయి. ఏ నాయకుడిని ఎందుకు ఎన్నుకోవాలో వివరిస్తూ ప్రచారం చేసే పనిలో ఉన్నారు. అయితే సోషల్ మీడియా ప్రభావం కొన్ని సందర్భాల్లో ప్రజలు ఎవర్ని ఎన్నుకోవాలో నిర్ణయించే స్థాయికి చేరుకుంటుందని పలువురు రాజకీయ నేతలే పేర్కొంటున్నారు. అందుకే రాజకీయ పార్టీలు ఈ సరికొత్త వేదికను ప్రధాన ఎన్నికల అస్త్రంగా అందిపుచ్చుకుంటున్న దరిమిలా వాటిపై ఆయా సంస్థలు దృష్టి సారించారు. అంతేకాకుండా ఉమ్మడి జిల్లాలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఓటర్ల ను పలు కోణాల్లో పలుకరిస్తున్నారు. బరిలో ఉన్న అభ్యర్థుల సత్తా తెలుసుకునేందుకు ముందస్తుగా సర్వే చేస్తున్నాయి. పల్లెలు, పట్టణాల్లో తమ సిబ్బంది తో ఓటరు నాడీ తెలుసుకుంటున్నాయి.



## మండలంలో ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి వేడుకలు

వర్ధన్నపేట ఏప్రిల్05(మేజర్ న్యూస్ సూర్య): వర్ధన్నపేట మండల కేంద్రం లోని అంబేద్కర్ చౌరస్తా నందు వర్ధన్నపేట శాసనసభ్యులు విశ్రాంత ఐపిఎస్ అధికారి కే ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు వర్ధన్నపేట నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, టౌన్ అధ్యక్షుడు మైస సురేష్, ఐనవోలు మండల అధ్యక్షుడు సమ్మెట్ట మహేందర్ గౌడ్ వర్ధన్నపేట మండలం నాయకులు పోశాల వెంకన్న గౌడ్, ఎం.డి అఫ్సర్, కొండేటి బాలకృష్ణ, కీమా నాయక్,సాయి కుమార్, కౌన్సిలర్లు సుధీర్, మహేందర్ తో పాటు జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎప్పటికైనా ప్రజాక్షేత్రంలోనే

### బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు



ఏటూరునాగారం. ఏప్రిల్ 5మేజర్ న్యూస్ సూర్య : ప్రజలతో మమేకమై ప్రజాక్షేత్రంలోనే ఉంటానని, బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతానని బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొంత మంది వ్యక్తులు పాత వీడియోలను ఇప్పుడు బయటకు తీసి ఎదో పార్టీ మారుతున్నాడని ప్రచారం చేయడం సమంజసం కాదన్నా రు. కడియం శ్రీహరితో ఉన్న విడియో గత ఏడాది మా పెద్ద నాన పరమపదించినప్పుడు వచ్చిన వీడియోను కొంత మంది కావాలని పనిగట్టుకొని ట్రోల్ చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. బీఆర్ఎస్ పార్టీ వీడేది లేదని, గతకంటే ఇంకా కష్టపడి పనిచేస్తూ ప్రజలకు అండగా ఉంటానన్నారు. ప్రజల సమస్యలను నా సమస్యలుగా అనుకొని తీర్చడానికి కృషి చేస్తా అన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ రైతులకు ధాన్యం బోనస్ రూ.500లు ఇస్తామని చెప్పారని, అది వెంటనే అమలు చేయాలన్నారు. వర్షాకాలం, ఎండకాలం పంటలు కూడా రైతులకు వచ్చాయని, ధాన్యాన్ని విక్రయిస్తున్నార న్నారు. వెంటనే బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# విద్యార్థులకు సంపూర్ణ అభ్యాసం అవసరం

కాజీపేట, ఏప్రిల్ 05, సూర్య న్యూస్: విద్యార్థులకు సంపూర్ణ అభ్యాసం అవసరమని, ఈవెంట్‌లలో ఇటువంటి భాగస్వామ్యం ఎక్కువ అభ్యాసానికి దారి తీయడమే కాకుండా అభివృద్ధికి సహాయ పడుతుందని నిట్ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుద్ధి అన్నారు. శుక్రవారం స్ప్రింగ్ స్ప్రీ 24 నిట్‌ను వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుద్ధి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్ప్రింగ్ స్ప్రీ 24 ని ఏకతాటి పైకి తీసుకొచ్చి నందుకు మొత్తం బృందాన్ని అభినందించారు. డిన్ స్టూడెంట్






వెల్ఫేర్ ప్రొఫెసర్ డి. శ్రీనివాసాచారి మాట్లాడుతూ రానున్న మూడు రోజుల పాటు 40 కి పైగా ఈవెంట్‌లు నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని స్ప్రింగ్ స్ప్రీ ని విజయవంతం చేయాలన్నారు. ప్రారంబోత్సవం అనంతరం తాడూరి రేణుక , ప్రముఖ కూచిపూడి నర్తకి శిష్యులు వివిధ కూచిపూడి నాట్యం ప్రదర్శించారు. ఏక్ భారత్ శ్రేష్ట్ భారత్ క్లబ్ నిర్వహించింది. అనంతరం ఈవెంట్ లు ప్రదర్శించారు.





# మజ్జిగ కాదు మంచి నీళ్లు ఇవ్వట్లేదు



వెంకటాపురం నూగూరు ఏప్రిల్ 5 మేజర్ న్యూస్ సూర్య: ఉంచుకుని గత ప్రభుత్వ హయాంలో ఏప్రిల్ నుంచి జూన్ నెల వరకు మూడు నెలలపాటు గతంలో మండలం అంతటా చలివేంద్రాలు నిర్వహించారు. అందుకు గ్రామ పంచాయతీ, మున్సిపల్ నిధులు ఖర్చు చేసేవారు.గ్రామాలుతేడా లేకుండా చలివేంద్రాలతో పాటు మజ్జిగ కేంద్రాలు కూడా ఏర్పాటు చేశారు. ఈ ఏడాది మార్చి నెలాఖరు నుంచే అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. అయినా ఇంతవరకు ప్రభుత్వ పరంగా చలివేంద్రాల ఏర్పాటు ఊసేలేదు. ఇప్పటికే పంచాయతీల్లో చిన్నపాటి పనులకే నిధులు లేకపోయాయి. అలాంటిది మండల నిర్వహణ ఎలా అనేది సమస్యగా మారింది. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శుల్లోనూ సందిగ్ధం నెలకొంది.గతంలో నిరంతర పర్యవేక్షణ18 గ్రామ పంచాయతీలున్నాయి. గత ప్రభుత్వ హయాంలో జనం రద్దీగా ఉండే చోట గతంలోచలివేంద్రాలునిర్వహించారు. పల్లెల్లో కూడా ఏర్పాటు చేశారు. కేంద్రాలు పెట్టారా.. లేదా?;రోజూ కుండల్లో నీరు నింపారా.. లేదా? అనే విషయాన్ని నిత్యం ఫొటోలు తీసి ఉంచాల్సి వచ్చేది. ఉన్నతాధికారుల నిరంతర పర్యవేక్షణ ఉండేది. గాలికొదిలేసిన ప్రభుత్వం కాంగ్రెస్అధికారంలోకి వచ్చాక అధికారులు చలివేంద్రాల నిర్వహణను గాలికొదిలేశారు. వీటిపై కలెక్టర్ స్థాయిలో పర్యవేక్షణ కూడా కొరవడిందన్న విమర్శలున్నాయి. మండలంలో స్వచ్ఛంద సంస్థల సహకారంతో కేంద్రాలు ఏర్పాటు చేసేవారు. సదరు అధికారులే పట్టించుకోకపోవడంతో సహాయం చేయాలన్న ఆలోచన వారిలో ఉన్నా, నిర్వహణ సమస్య కారణంగా ముందుకు రావడం లేదు. కార్యాలయాల్లోనూ కష్టాలు. మండల స్థాయిలో మండల ప్రజా పరిషత్, తహసీల్దార్, ఇతర శాఖల కార్యాలయాల్లోనూ చలివేంద్రాల ఏర్పాటు కానరావడంలేదు. కార్యాలయాలు న్నాయి. వ్యక్తిగత పనుల నిమిత్తం మండలంలో దూర ప్రాంతాల నుంచి ఎక్కువ మంది ఇక్కడికి నిత్యం వస్తుంటారు. దాహార్తితో వచ్చే వారికి కార్యాలయం ఆవరణ అంతా గాలించినా ఎక్కడా చలివేంద్రాల ఆచూకీ కనిపించడం లేదు. దీంతో దుకాణాల వద్దకు పరుగులు తీస్తున్నారు.

### పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

జూన్ నెలాఖరు వరకు ఈ ఏడాది అత్యధిక ఉష్ణోగ్రతలుంటాయని వాతావరణ హెచ్చరికల కేంద్రం ప్రకటించింది. మండలంలోని పలు ప్రాంతాల్లో గత మూడు రోజులుగా 42 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వడగాడ్పుల తీవ్రత కూడా పెరుగుతోంది. అత్యధిక ఉష్ణోగ్రతల కారణంగా మధ్యాహ్నం వేళ రోడ్లన్నీ కర్ఫ్యూ వాతావరణం తలపించేలా నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఈ పరిస్థితుల్లో మండలంలో గ్రామాలలో చలివేంద్రాల ఏర్పాటుకు అధికార యంత్రాంగం తక్షణమే చర్యలు తీసుకోవాలని మండల వాసులు కోరుతున్నారు



## ఆదిమానవుల గుహల సందర్శన

తాడ్వాయి ఏప్రిల్ 5 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని దామెరవాయి అడవుల్లో సూరుగుండయ్యా గుట్టపై పురాతన కాలం నాటి ఆధిమానవుల గుహలను గ్రామానికీ చెందిన చిన్నారులు శుక్రవారం సెలవు దినం కావడంతో గుట్టపై ఉన్న వాటిని చూడడానికి వెళ్ళారు.గుహల చరిత్ర అన్వేషణ కార్తీక్ చిన్నారులు వాటీ గురించి పెద్దవాళ్ళు చెపుతుంటే విన్నాము రాక్షస గుహలు మరింత అభివృద్ధి చేసి పర్యాటకులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని వారు కోరుతున్నారు.

## పర్వతగిరి దళిత నాయకులు మండలంలో భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబుజగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలు



పర్వతగిరి( ఏప్రిల్ 5 )సూర్య న్యూస్: భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబుజగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా పర్వతగిరి మండలంలోని అంబేద్కర్ సెంటర్లో చిత్రపటానికి పూలమాల వేయడం జరిగింది. దళిత జాతి కోసం అహర్నిశలు పాటుపడ్డ మహోన్నత వ్యక్తి. ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్. ఈ జయంతి కార్యక్రమంలో దళిత రత్న అవార్డు గ్రహీత చిన్నపాక శ్రీనివాస్. అంబేద్కర్ అవార్డు గ్రహీత జంగిలి బాబు. సోమవారం మాజీ సర్పంచ్ ఏర్పుల శ్రీనివాస్. చౌత నెక్కొండ మాజీ ఎంపీటీసీ దబ్బట యాలాద్రి. మాదిగ ఐక్య సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు బోట్ల భాస్కర్. సీనియర్ నాయకులు మట్టపల్లి కుమారస్వామి.యూత్ నాయకులు రాపాక మధు. బొట్ల శ్రావణ్. తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ పార్లమెంట్ పూర్వ ప్రముఖుల సమావేశాన్ని విజయవంతం చేయాలి

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ ఆనంద్ కుమార్

హనుమకొండ టౌన్, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్ : ఈనెల 7న వరంగల్ పార్లమెంట్ పూర్వ ప్రముఖుల సమావేశం హనుమకొండ రాయపూర్ లోని జక్రియ గార్డెన్స్ లో నిర్వహించనున్నామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ ఆనంద్ కుమార్ తెలిపారు. శుక్రవారం హనుమకొండ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ ఆస్పరెంట్ బొడ్డు సునీతతో కలిసి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి టిక్కెట్ కేటాయించకుండా బయటి వారికి కేటాయించిన తరుణం లో ప్రజాభిప్రాయం కోసం ఈనెల 7న జక్రియ గార్డెన్స్ లో సమావేశం నిర్వహిస్తున్నామని ఈ సమావేశానికి వివిధ కుల సంఘాల నాయకులతో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొనదల్చిన వారు 9398905387, 6301891175 నెంబర్ల పై సంప్రదించాలని ఆయన కోరారు.




# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలు

మహబూబాబాద్,టౌన్,ఏప్రిల్ 05, మేజర్ న్యూస్ (సూర్య): భారత మాజీ ఉప ప్రధాని, బాబు జగ్జీవన్ రామ్ 116వ, జయంతి ఉత్సవాలు మహబూబాబాద్ పట్టణం మదర్ థెరిస్సా సెంటర్లోని శుక్రవారం బాబు జగ్జీవన్ రామ్





విగ్రహం వద్ద జరిగాయి, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామనాధ్ కేకన్, అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు, (రెవెన్యూ), లెనిన్ వత్సల్ టోప్పో,



డేవిడ్,లు ఆయన విగ్రహానికి పూలమాలలు వేశారు, ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ బాలరాజు, డీఈఓ రామారావు, ట్రైబల్ వెల్ఫేస్ ఆఫీసర్ ఎర్రన్న, గ్రౌండ్ వాటర్ ఏడి సురేష్, మహబూబాబాద్ ఆర్డిఓ అలివేలు, మున్సిపల్ కమిషనర్ రవీందర్, డిఈ ఉపేందర్, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ రామకృష్ణ, ఉప వైద్యాధికారి డాక్టర్ అంబరీష్, తహసిల్దార్ భగవాన్ రెడ్డి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అర్వపల్లి కుటుంబానికి ఓదార్పు



కేసముద్రం,ఏప్రిల్ 5 మేజర్ న్యూస్ (సూర్య)కేసముద్రం స్టేషన్ కు చెందిన ఆర్ఎంపి వైద్యులు అర్వపల్లి గణేష్ అనారోగ్యం తో శుక్రవారం మృతి చెందగా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్ మహమ్మద్ నజీర్ అహ్మద్, బిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు జాటోత్ హరీష్ నాయక్, మండల యూత్ నాయకులు తరాల వీరేష్ యాదవ్ తదితరులు గణేష్ పార్థివ దేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి,గణేష్ ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుడిని ప్రార్థించారు.

## క్రీస్తు జ్యోతి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఉచిత వైద్య శిబిరం



హనుమకొండ టౌన్, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్ : డాక్టర్ రెవరెండ్ పాల్సన్ రాజ్ జన్మదినం సందర్భంగా హనుమకొండ కాకాజి కాలనీలోని క్రీస్తు జ్యోతి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు హాస్పటల్ చైర్మన్ డాక్టర్ ప్రదీప్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ రెవరెండ్ పాల్సన్ రాజ్ జన్మదినాన్ని పురస్కరించుకొని పేద ప్రజలకు వైద్య సేవలు ఉచితంగా అందించాలనే ఉద్దేశంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ శిబిరం ద్వారా ఆర్థో , గైనిక్, యూరాలజీ, జనరల్ సర్జన్, జనరల్ ఫిజీషియన్ లకు సంబంధించిన రోగులకు ఉచితంగా ఓపి చూడడంతో పాటు వైద్య పరీక్షలు నిర్వహించి అత్యాధునిక వైద్య పరికరాలతో వైద్యం అందించామని తెలిపారు. రోగులకు అత్యాధునిక ఇంజక్షన్లు ఇవ్వడంతో వైద్యులు పలు సూచనలు చేశారని అన్నారు. ఈ వైద్య శిబిరంలో 400 మందికి పైగా రోగులు పాల్గొని వైద్య సేవలు పొందారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ సత్యం , డాక్టర్ దివ్య, హాస్పటల్ మేనేజర్ హైమా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షులుగా బండం మల్లారెడ్డి



కాటారం, ఏప్రిల్ 5, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండల బిజెపి అధ్యక్షునిగా బండం మల్లారెడ్డి ను నియమించినట్లు పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ప్రకటించారు. గంగారం గ్రామానికి చెందిన మల్లారెడ్డి ప్రస్తుతం బిజెపి కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన పదవికి న్యాయం చేస్తానని తెలిపారు. కాటారం మండలంలో గ్రామ గ్రామాన పార్టీని బలోపేతం చేస్తానని తెలిపారు.

# కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఏమయ్యాయి




### దొంగ హామీలతో అధికారంలోకి వచ్చింది కాంగ్రెస్

### రైతులను నిండా ముంచుతుంది రేవంత్ రెడ్డి ప్రభుత్వం

### రైతు సత్యాగ్రహ దీక్షలో బిజెపి నాయకులు ధ్వజం

హనుమకొండ టౌన్, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్ : రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి అధ్వర్యంలో శుక్రవారం హనుమకొండ హంటర్ రోడ్ విష్ణుప్రియ గార్డెన్స్ ఎదురుగా గల బిజెపి వరంగల్ పార్లమెంట్ కార్యాలయంలో రైతు సత్యాగ్రహ దీక్ష' చేపట్టారు. ఈ దీక్షకు ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి డాక్టర్ గుండె విజయ రామారావు , బిజెపి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆరూరి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీల అమలులో నిర్లక్ష్యం వహిస్తున్నది సాగునీరు అందక పంటలు ఎండిపోయి నష్టపోయిన తెలంగాణ రైతుల అంతర్మధనానికి అద్దం పడుతున్నది నేటి రేవంత్ రెడ్డి గారి పరిపాలన అని ఎద్దేవా చేశారు. బిజెపి ఆధ్వర్యంలో రైతుల పక్షాన చేస్తున్న సత్యాగ్రహ దీక్ష రైతుల మనోవ్యథను రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయడం కోసమే అన్నారు. సాగు నీరు అందనివ్వకుండ, సబ్సిడీ ఎరువులు ఇవ్వకుండా రైతులను అరిగొసలు పెడుతున్నది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎన్నికల ముందు ఇస్తం అన్న రైతు బరోసా ఊసే లేదు, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలైన 2 లక్షల రుణమాఫీ,రైతు భరోసా ద్వారా రైతులకు,కౌలు రైతులకు ఎకరా 15000 రూపాయలు,రైతు కూలీలకు 12000 రూపాయలు ,వరికి ప్రతి క్వింటల్ ధాన్యానికి 500 రూపాయల బోనస్ హమాలు ఎక్కడ అని ప్రశ్నించారు. మాజీ మంత్రి డాక్టర్. విజయ రామారావు మాట్లాడుతూ వడగళ్ళ వర్షానికి నష్టపోయి ఆత్మహత్య చెకున్న రైతు కటుంబలను అదుకోవాలని డిమాండ్ చేశారు.అసలు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు చెప్పింది ఏమిటీ ఇప్పుడు చేస్తుంది ఏమిటీ. ఆరు గ్యారేంటిలు అన్నారు మరి ఏమయ్యాయి హామీలు అని ప్రశ్నించారు. అనాడు తెలంగాణ ఇవ్వకుండా వందల మంది ప్రాణాలు తీసుకుంది కాంగ్రెస్ ప్రభుత్వం, ఈరోజు అన్నం పెట్టే రైతుల ఉసురు పోసుకుంటుంది కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయకుంటే రైతులతో కలిసి అవసరమైతే ఎన్నికల తర్వాత అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. బిజెపి జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ మాట్లాడుతూ వరికి బోనస్ ఎక్కడ, పంట నష్టానికి పరిహారం ఎక్కడ, రైతులకు ఇస్తామన్న బీమా ఎక్కడ, ప్రభుత్వం ఏర్పడిన తక్షణమే చేస్తామన్న రుణమాఫీ ఎక్కడ అని ప్రశ్నించారు. బోగస్ మాటలు చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నోరు విప్పాలి రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ ఓరుగల్లు రైతుల పక్షాన 'రైతు దీక్ష' చేపట్టడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ ప్రభారి డాక్టర్.మురళీధర్ గౌడ్ , మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, రాష్ట్ర నాయకులు గురుమూర్తి శివకుమార్, గుజ్జ సత్యనారాయణ రావు, డాక్టర్.పెసరు విజయ చందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు కొలను సంతోష్ రెడ్డి, అర్.పి.జయంత్ లాల్, పులి సర్రోతం రెడ్డి, కార్పొరేటర్లు దాస్యం అభినవ్ భాస్కర్, గుజ్జుల వసంత మహేందర్ రెడ్డి, జిల్లా ఆఫీస్ బేరర్లు, వివిధ మండల డివిజన్ అధ్యక్షులు, జిల్లా కిసాన్ మోర్చ నాయకులు గండు సారయ్య, పెద్ది మహేందర్ రెడ్డి, అమృతరావు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ గొప్ప స్ఫూర్తి ప్రధాత



### మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

హనుమకొండ టౌన్, ఏప్రిల్ 5, మేజర్ న్యూస్:బాబు జగ్జీవన్ రామ్ బహుజనలకు గొప్ప స్ఫూర్తి ప్రధాత అని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతిని బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో శుక్రవారం రోజున నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ గొప్ప స్వాతంత్ర సమర యోధుడు, సంఘ సంస్కర్త, గొప్ప రాజకీయవేత్త అని కొనియాడారు. నలభై ఏళ్ళపాటు భారత పార్లమెంటులో పని చేశారని, ఉప ప్రధానిగా సేవలందించారని గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాల నుంచి రాజకీయంగా దేశ అత్యున్నత స్థాయి పదవులను చేపట్టడం అందరికి స్ఫూర్తిదాయకం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, కార్పొరేటర్లు సంకు నర్సింగ్, మాజీ కార్పొరేటర్లు లక్ష్మీ నారాయణ, యాదగిరి, నాయిమోద్దీన్, బాబు రావు, పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, జనార్ధన్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు కనకరాజు, మనోజ్, నాయకులు పరుశురాములు, జానకి రాములు, వీరేందర్, రవీందర్ రావు, చాగంటి రమేష్, విద్యార్థి నాయకులు శ్రీకాంత్, రఘు, రాజశేఖర్, గౌస్ ఖాన్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీరు అందించడంలో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి

**-అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో**

మహబూబాబాద్ ప్రతినిధి,ఏప్రిల్5, మేజర్ న్యూస్(సూర్య): ఎండాకాలం దృష్ట్యా ప్రజలకు త్రాగునీరు అందించడంలో ఇబ్బందులు లేకుండా చర్యలు తిసుకోవాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు.శుక్రవారం మహబూబాబాద్ మండలం గుండాలగడ్డ తండా గ్రామ పంచాయతీ, పరిధిలో ఓపెన్ వెల్ త్రాగునీరు అందించే సోర్సులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎండాకాలం దృష్ట్యా భూగర్భ జలాలు అడుగంటిపోయిన నేపథ్యంలో ప్రజలకు త్రాగునీరు అందించేందుకు మిషన్ భగీరథ స్థానిక వాటర్ సోర్సుల ద్వారా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా





కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాలు జారీ చేశారని అందుకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో అధికారులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. రిపేరులో ఉన్న మిషన్ భగీరథ పైప్ లైన్లు వెంటనే రిపేర్ చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఆయన వెంట జూనియర్ పంచాయతీ కార్యదర్శులు స్పందన, ఉపేందర్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# చరిత్ర మరువలేని ఉద్యమనాయకుడు బాబు జగ్జీవన్ రావు



**సిపిఎం మండల నాయకులు ఇసంపల్లి సైదులు**

నెల్లికుదురు ఏప్రిల్ 5 మేజర్ న్యూస్(సూర్య): చరిత్ర మరువలేనిఉద్యమ నాయకుడు,స్వాతంత్ర సమరయోధుడు,భారత దళిత తొలి ప్రధాని,గొప్ప సంఘసంస్కర్త బాబు జగ్జీవన్ రావ్ అని సిపిఎం మండల నాయకులు ఇసంపెల్లి సైదులు అన్నారు. శుక్రవారంమండలంలోని మునగల వీడు గ్రామంలోఉపాధి హామీ కూలీల సమక్షంలోసిపిఎం మండల నాయకులు సైదులుఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావ్ 116వ జయంతి వేడుకలను నిర్వహించారు.అనంతరం సైదులు మాట్లాడుతూ సమాజంలో న్యాయపోరాటంలో ప్రజల కోసంప్రాణాలను సైతంవదిలేసిప్రజలే నాకు ప్రాణం అని అణిచివేత అవమానాన్ని, అంటరాని తనాన్ని సమూలంగా నిర్మూలించే తీసుకురావాలని అనేక పోరాట రూపాలను నెలకొల్పిన గొప్ప మహనీయుడుబాబు జగ్జీవన్ రావ్ అని కొనియాడారు.ఆయన బాటలోఅక్షయాలను ముందుకు తీసుకుపోవడానికి మనంఅందరం కలిసి ముందుకు రావాలనిఅన్నారు.ఈ కార్యక్రమంలోనాగరాజు, ముత్తయ్య, వెంకన్న, పవన్, సంగీత, అనసూయ,జ్యోతి,పరిపాటి పల్లవి,లక్ష్మి, ఎల్లమ్మ, ఇద్దమ్మ,పద్మ, వెంకటమ్మ, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.



## బెస్ట్ సింగర్ నేషనల్ అవార్డు అందుకున్న బాసంపెల్లి నరేష్


నెల్లికుదురు ఏప్రిల్ 5 మేజర్ న్యూస్(సూర్య) తన గాత్రానికి బెస్ట్ సింగర్ నేషనల్ అవార్డు దక్కిందని బాసంపల్లి నరేష్ అన్నారు.మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన బాసంపెల్లి నరేష్ హైదరాబాదులోని బిర్లా మందిర్ ఆడిటోరియంలో జరిగినగద్దర్ యాద సభలో ప్రపంచ జానపదదినోత్సవాన్ని పురస్కరించుకొని నటుడు ప్రొడ్యూసర్ అంబిక కృష్ణచేతులమీదుగాబాసంపెల్లి నరేష్ బెస్ట్ సింగర్ నేషనల్ అవార్డును అందుకున్నారనిశుక్రవారంవిలేకరుల సమావేశంలో తెలిపారు.అనంతరం నరేష్ మాట్లాడుతూతనకు పది సంవత్సరాల వయసు నుండిపాటలు పాడుతూ వివిధ నాటకాలలో పాల్గొన్నానని,తన గాత్రంతోచాలామందిని మెప్పించానని అన్నారు. తనగాత్రానికి భవిష్యత్తులోసినిమాలలో టీవీ షోలలోఅవకాశా లురావాలని కోరారు.ఈఅవార్డు కార్యక్రమంలోనరేష్ తల్లిదండ్రులుబా సంపల్లి వెంకన్న సారమ్మ,రాజు, స్రవంతి,తన భార్య మౌనిక కూతురు సహస్ర లుపాల్గొన్నారు. నా గాత్రాన్ని ప్రోత్సహించాలనుకునేవారు,ఒక అవకాశం ఇవ్వాలనుకునేవారు,గాత్రం ప్రతిభరెండుఉన్నబాసంపల్లి నరేష్ కి అవకాశం కల్పించాలని గ్రామస్తులు కోరారు.ఆకాశం ఇవ్వాలనేవారు 9550077518 నెంబర్ కి ఫోన్ చేయాలని కోరారు.



# బల్దియాలో డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**నివాళులు అర్పించిన అధికారులు సిబ్బంది**

వరంగల్ టౌన్ ఏప్రిల్ 05 మేజర్ న్యూస్ (సూర్య)డా.బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో అధికారులు సిబ్బంది ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సంద ర్భంగా డిప్యూటీ కమిషనర్ రవీం దర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశం లో సి ఎం హెచ్ ఓ ఇతర ఉన్నతాధికారులు మాట్లాడు తూ కమీషనర్ ఆదేశం మేరకు జయంతి వేడుకలు నిర్వహించడం జరుగుతుందని, డా.బాబు జగ్జీవాన్ రామ్ దేశ తొలి కేబినెట్ మంత్రి వర్గం లో కార్మిక శాఖ మంత్రి గా నిరుపమాన సేవలు అందించారని కొనియాడారు. ఆయన ఆశయాలను స్ఫూర్తి గా తీసుకొని ముందుకు సాగాలని కోరారు.ఈ కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా. రాజేష్, హెచ్ ఓ రమేష్, టి పి ఆర్ ఓ రాజేష్, ఈ ఈ సంజయ్ కుమార్, టి ఎం సి రమేష్, జే ఏ సి అధ్యక్షులు గౌరీ శంకర్ సూపరిండెంట్ లు బాకం సంతోష్, ఆనంద్, జే ఏ సి ప్రధాన కార్యదర్శి గోల్కొండ శ్రీను, కార్యవర్గ సభ్యులు రాజరపు భాస్కర్ బోట్ల రమేష్ పుల్ల రమేష్ పాశం రవి తదితరులు పాల్గొన్నారు.





## బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయంతి

ఇనుగుర్తి ఏప్రిల్ 5 మేజర్ న్యూస్( సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలోని ఆయన చిత్రపటానికి అంబేద్కర్ యువజన సంఘం తరపు న పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పప్పుల వెంకన్న(108) మాట్లాడుతూ.. జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య, సమరయోధుడు, సంఘసంస్కర్త, రాజకీయవేత్త, బీహార్ లోని వెనుకబడిన వర్గాల నుంచి వచ్చాడు. అతను బాబుజిగా ప్రసిద్ధుడు భారత పార్లమెంటులో 40 ఏళ్ల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా వ్యవహరించారు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించాడు. 1937లో బీహార్ శాసనసభ ఎన్నికయ్యాడు. ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించాడు. భారతదేశ మొత్తం గర్వించదగ్గ స్వాతంత్ర సమరయోధులను గుర్తు చేశారు. ప్రతి ఒక్క యువత వారిని స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలని ప్రత్యేకంగా రాజకీయ నాయకులు వారిని చూసి చాలా నేర్చుకోవాలని అన్నారు. కులాల మతాలను ఏకం చేస్తూ అన్ని మత కులాలను ఏకీభవిస్తూ సమ సమాజం కోసం ఎంతో కృషించిన వారి యొక్క అభివృద్ధి ప్రతాన్నోడై ఈరోజు చరిత్ర పుటలలో లెక్కించబడ్డారని వ్యాఖ్యానించారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పప్పుల వెంకన్న(108), మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి, వద్దిరాజు పెద్ద వెంకన్న, బేతమల్ల చంద్రయ్య, గుజ్జనూరి బాబురావు, పింగిలి శ్రీనివాస్, పప్పులు వెంకన్న (టీచర్ ),చిన్నాల కట్టయ్య, దార్ల భాస్కర్, మంకాళి సలీం, బూర రజనీకాంత్, ఎలమద్రి ప్రభాకర్, నదునూరి కొమరయ్య, నాగేల్లి సుదీర్, సట్ల యాకయ్య, ఓరుగంటి జంపయ్య, మలిశెట్టి శ్యామ్, పప్పుల యాకయ్య, వెంకయ్య గారి మధు, ఇతర బహుజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు ప్రాధాన్యతను విస్తృతం చేయండి




## జిల్లా స్వీప్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి పిడబ్ల్యుడి సీనియర్ సిటిజన్‌లకు ఓటు ప్రాముఖ్యత పై అవగాహన కార్యక్రమం

వరంగల్ టౌన్ ఏప్రిల్ 5 మేజర్ న్యూస్ (సూర్య): ఓటు హక్కు ప్రాధాన్యతను విస్తృతం చేయాల్సిన అవసరం ఉందని వరంగల్ జిల్లా స్వీప్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి అభిప్రాయపడ్డారు.లోక్ సభ ఎన్నికల నేపద్యం లో వరంగల్ లోక్ సభ నియోజక వర్గ పరిధి 106- వరంగల్ (తూర్పు) నియోజక వర్గానికి సంబందించి స్వీప్ -2024(సిస్టమాటిక్ ఓటర్ ఎడ్యుకేషన్ ఎలక్ట్రల్ పార్టిసిపేషన్) అవగాహన కార్యక్రమం లో భాగం గా శుక్రవారం వరంగల్ స్టేషన్ రోడ్ లో గల శరణ్య లాడ్జిలో దివ్యాంగులు( పి డబ్ల్యు డి) సీనియర్ సిటిజనులకు ఓటు హక్కు చైతన్యంపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి నోడల్ అధికారి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగులు, సీనియర్ సిటిజన్లో రానున్న ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించు కోవాలని పోలింగ్ కేంద్రాల్లో దివ్యాంగులకు వృద్ధులకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ప్రధానంగా సీనియర్ సిటిజన్ లు వారి పిల్లలకు ఓటు హక్కు ప్రాధాన్యతను తెలియజేసి పోలింగ్ లో భాగస్వాములను చేయాలని, అర్బన్ ప్రాంతం లో పోలింగ్ శాతం తక్కువ గా నమోదు కావడం విచారకరమని, ఒక్క ఓటే కదా వేయకుంటే ఏమవుతుందనే ధోరణి వీడనాడాలని, దివ్యాంగులు శారీరకంగా వైకల్యం ఉన్నప్పటికిని మానసికంగా చాలా బలవంతులని పి డబ్ల్యు డి



ఓటర్లను కూడా చైతన్యం చేసి పోలింగ్ లో భాగస్వాములు అయ్యేలా చూడాల్సిన అవసరం ఉందని, పోలింగ్ సమయంలో పిడబ్ల్యుడి ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి వీలుగా ఉచితంగా ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేయడం జరిగిందని అట్టి సేవలను వినియోగించుకోవాలని ఈ సందర్భంగా నోడల్ అధికారి తెలియజేశారు.ఈ సందర్భం గా పి డబ్ల్యు డి సీనియర్ సిటిజన్ లతో ఓటరు ప్రతిజ్ఞ నిర్వహింపజేశారు.అంతకు ముందు కళాజాత బృందం ద్వారా ఓటు హక్కు వినియోగం పై పాటల రూపం లో అవగాహన కలిగించారు.ఇట్టి కార్యక్రమంలో సి డి పి ఓ విశ్వజ, డి ఎస్ డి ఓ సత్యవాణి, వరంగల్ (తూర్పు) నియోజకవర్గ స్వీప్ నోడల్ అధికారి కోలా రాజేష్ కుమార్ గౌడ్, టిఎంసి రమేష్, నవతెలంగాణ వికలాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఎండి అజీమ్, సీనియర్ సిటిజన్ లు డా. రాజేంద్రప్రసాద్, మల్లారెడ్డి, సంజీవ రావు, దివ్యంగ సంఘ నాయకులు రాజేందర్, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

# సమానత్వ సాక్షాత్కారమే జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళి

## కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరూరి కుమార్

వరంగల్ టౌన్ ఏప్రిల్ 5 మేజర్ న్యూస్ (సూర్య)స్వాతంత్రం సిద్ధించి 75 వసంతాలు దాటిన నేటికీ భారతదేశంలో కొనసాగుతున్న దుర్మార్గ, దారుణ మైన కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేసి సమానత్వం సాధించడమే బాబు జగ్జీవన్ రామ్ కి ఇచ్చే ఘనమైన నివాళి అవుతుందని కుల వివక్ష పోరాట సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆరూరి కుమార్ అన్నారు. వరంగల్ రామన్నపేట ప్రధాన కూడలిలో కెవిపిఎస్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మనువాద, మతోన్మాదుల పాలనలో దుర్మార్గమైన, దారుణమైన కుల వ్యవస్థ పెట్రేగి పోతుందని అన్నారు. రాజ్యాంగ హక్కులు కాల రాయడమే కాకుండా ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్లకు కట్ట పెడుతూ రిజర్వేషన్లు అమలులు లేకుండా చేస్తున్నారని అన్నారు. జగ్జీవన్ రామ్ కార్మిక శాఖ మంత్రిగా ఉన్న సమయంలో కార్మిక సంక్షేమ చట్టాలను తీసుకు వచ్చాడని ఆయన తెచ్చిన కార్మిక చట్టాలను మనువాద, మతన్మాద పాలకులు 4 లేబర్ కోడ్లుగా పెట్టి కార్మిక చట్టాలను యాజమాన్యాలకు తాకట్టు పెట్టారని మండిపడ్డారు. ఉద్యోగుల బీమా చట్టం ద్వారా ప్రావిడెంట్ ఫండ్ ను ఏర్పాటు చేసి కార్మికుల జీవితాలకు భరోసా కల్పిస్తే నేటి మనవాద, మతోన్మాద, పాలకులు ఆ నిధులను కాజేస్తున్నారని, దేశంలో కుల వ్యవస్థను పెంచి రాజకీయ లబ్ధి పొందుతున్నారనీ , అందుకు మన రాష్ట్రంలో జరుగుతున్న కుల దురంకార హత్యలే నిదర్శనమని అన్నారు. వరంగల్



జిల్లాలో సైతం దళిత ఉద్యోగులకు ఇల్లు అద్దెకు ఇవ్వకపోవడం మనము తరచు వింటూనే ఉన్నామని అన్నారు. దేశంలో కుల అంతరాలు తొలగినప్పుడే దేశ అభివృద్ధి ముందుకు కొనసాగుతుందని కులాల మధ్య అంతర్యాలు ఉండకూడదని కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి సమానత్వం సాధించడం మే లక్ష్యం చేసుకొని జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో పోరాడుదాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కొంగర వరుణ్, మడిపోజు అనిల్, ఇనుముల కిరణ్, కుమారస్వామి, వీరస్వామి, దామెర శీను, శివ, రమేష్, దాసు, తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం



### జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

### బాబు జగ్జీవన్ రాం చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన కలెక్టర్

వరంగల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 5 మేజర్ న్యూస్ (సూర్య): బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పేర్కొన్నారు.శుక్రవారం డా. బాబు జగ్జీవన్ రాం 117 వ జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్సి సంక్షేమ శాఖ ఆద్వర్యం లో ఏర్పాటు చేసిన వేడుకలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ శ్రీనివాస్ లతో కలసి కలెక్టర్ దేశ తొలి కార్మిక శాఖ మంత్రి జగ్జివన్ రాం నిలువెత్తు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాలులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితంస్పూర్తిదాయకమన్నారు.దేశ స్వాతంత్ర్య సమరయోధుడిగా, గొప్ప రాజకీయవేత్తగా, సామాజిక సమానత్వం కోసం తన జీవితకాల పోరాటం చేసిన సంస్కరణ శీలియని తెలిపారు. దేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన గొప్ప దార్శనికుడు బాబూజి అన్నారు.ఆయన దేశ పురోభివృద్ధికి పునాదులు వేశారని, కార్మిక లోక పక్షపాతి అని అన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ సమాజంలో అంటరానివారికి సమానత్వం సాధించడానికి జీవితాన్నే అంకితం చేశారు. నవభారత నిర్మాణానికి ఆయన అలు పెరుగని కృషి చేశారు. సమాజ అభివృద్ధి కోసం ఎన్నో కొత్త చట్టాలు, సంస్కరణలు తీసుకురావడంలో ఆయన పాత్ర మరువ లేనిదన్నారు.ప్రజలంతా



సమానత్వంతో జీవించేందుకు అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప యోధుడు అన్నారు. ప్రజల సంక్షేమం కోసం నిర్వహిస్తున్న పథకాల ఫలాలు వారికి అందినప్పుడే ఆయన కల సాకారం అవుతుందని తెలిపారు. మహనీయులు లక్ష్యాల సాధన కోసం మనమంతా పాటుపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సి సంక్షేమ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా పరిషత్ సిఇఒ రాంరెడ్డి,డిసివో సంజీవ రావు,జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సత్యవాణి, లతో పాటు సీనియర్ సిటిజన్,ఉద్యోగులు ప్రజలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పెద్దమ్మ బోనాల పండుగ

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): ముదిరాజ్ ల కుల దైవం పెద్దమ్మ బోనాల పండుగను మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో కుల పెద్ద మనిషి చిరబోయిన బిక్షపతి, సొసైటీ అధ్యక్షులు చెలకలపెల్లి పెద్ద వీరస్వామి ల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల దైవం పెద్దమ్మ బోనాల పండుగ ను నిర్వహించడం వలన ఐక్యత, అభివృద్ధి పెంపొంది సంస్కృతి సంప్రదాయాలు పెంపొందుతాయన్నారు. గ్రామంలో అన్ని కులాల పెద్దల అండదండలతో ఇలాంటి పండుగలు నిర్వహించడం ఆనందంగా ఉందని, అందరం కలిసి మెలిసి ఉండడానికి పెద్దమ్మ తల్లి ఆశీర్వాదం తీసుకున్నామని అన్నారు. గ్రామంలో మంచి వాతావరణం ఉండాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్, కుల పెద్దలు నిమ్మనబోయిన రమేష్, సిరబోయిన యాకయ్య, పులి చేరాలు, చెలకలపెళ్ళి చిన్న వీరస్వామి, పులి బిక్ష పతి, ఈర్ల వీర స్వామి, ఈర్ల పెద్ద రమేష్, బండారి ఆయిలుమల్లు, ఈర్ల చిన్న రమేష్, బండారి ఐలుమల్లు, రమేష్, కృష్ణ, పులి రాజ్ కుమార్, ఈర్ల చిన్న రమేష్, పులి స్వామి, ఈర్ల ఐలుమల్లులతో పాటు ముదిరాజ్ యువకులు, పాల్గొన్నారు.

## ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



చిట్యాల, ఏప్రిల్ 5 మేజర్ న్యూస్: సమాజ స్థాపనకై కృషి చేసిన మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు సరిగొమ్ముల రాజేందర్ అద్యక్షతన మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి కార్య క్రమము నిర్వహించారు. చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు దలితబాందవుడు గొప్ప సంఘ సంస్కర్త దేశానికి అనేక సేవలు అందించిన భారత దేశ తొలి ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సేవలు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుర్రపు రాజేందర్, కట్కూరి శ్రీనివాస్, గురుకుంట్ల కిరణ్, పాముకుంట్ల చందర్, గుర్రపు అశోక్, తదితరులు పాల్గొన్నారు.




## నూతన వధూవరులను ఆశీర్వదించిన గోపాల్ నాయక్

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): నూతన వధూవరులను కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ ఆశీర్వదించారు.చెన్నారావుపేట గ్రామ శివారు నంబర్ వన్ కాలనికి చెందిన కాంగ్రెస్ నాయకుడు కందిక సునీల్-సుశీల దంపతుల కుమారుడు పూర్ణ చందర్-శ్వేత ల వివాహ రిసెప్షన్ వేడుక, లింగగిరి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మంద వేణు-రేణుక దంపతుల కుమారులు అఖిల్ గౌడ్-శ్రీవాణి ల రిసెప్షన్ వేడులకు హాజరై నూతన దంపతులకు ఆశీర్వాదం అందించారు.వీరి వెంట బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల ఉపాధ్యక్షులు నన్నెబొయిన రమేష్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దన రమేష్, మాజీ సర్పంచ్ భద్రు నాయక్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యాక్షులు రూపిక శ్రవణ్ కుమార్, శంకరం తండా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు హనుమ నాయక్, లింగగిరి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు చిందం కుమార్, మాజీ ఎంపీటీసీ ఈర్యా నాయక్, బిక్షపతి, అమ్మ చిరంజీవి, చీకటి చిన్న రాజు, కుక్కల అశోక్, సప్పిడి సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం

### ముప్పనపల్లి సహాయనిధి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

### దాతలకు కృతజ్ఞతలు తెలుపుతున్న బాధిత కుటుంబం సభ్యులు



కన్నాయిగూడెం, ఏప్రిల్ 05(మేజర్ న్యూస్ సూర్య ) : ముప్పనపల్లి గ్రామంకు చెందిన శ్రీరాముల భరత్ s/o రఘుపతి వారం రోజుల నుండి కడుపులో నొప్పితో బాధపడుతూ వరంగల్ హాస్పిటల్ అడ్మిట్ కాగా అపెండెక్స్ అని డాక్టర్స్ చెప్పారు.24 గంటలలో ఆపరేషన్ చెయ్యాలని వైద్య ఖర్చుల కొరకు ఒక లక్ష రూపాయలు అవుతాయాని వైద్యులు తెలపడం జరిగింది. రఘుపతి కుటుంబం వృత్తిరీత్యా మంగలి కావడంతో హాస్పిటల్ ఖర్చులు పెట్టుకునే స్తోమత లేక దాతల సహాయం కోరగా ముప్పనపల్లి సహాయ నిధి టీం దాతల సహాయంతో శుక్రవారం రోజున వరంగల్ హాస్పిటల్ కు వెళ్లి భరత్ ను పరామర్శించి 20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సహాయ నిధి సభ్యులు యం.డి.ఫైజోద్దీన్, వనం ప్రకాష్,యం.డి.ఏజాజ్,అక్కినపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఏటూరునాగారం ఏప్రిల్ 5. మేజర్ న్యూస్ సూర్య: ఏటూరునాగారం మండలంలో నేడు ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు పూర్తిగా విద్యుత్ సరఫరా ఉండదని డీఈ నాగేశ్వర్రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే ఉదయం 8 నుంచి సాయంత్రం 6 గంటల వరకు చిన్నబోయినపల్లి, రొయ్యూర్ ఫీడర్ కింద త్రీఫేజ్ విద్యుత్ సరఫరా ఉండదని, సింగిల్ఫేజ్ మాత్రం ఉంటుందని డీఈ పేర్కొన్నారు. రైతులు, వినియోగదారులు గమనించాలని కోరారు.



# బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

### హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 05, మేజర్ న్యూస్ : బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయమని ఆయన ఆశయ సాధన కు కృషి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జ్యోతిని వెలిగించిన అనంతరం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి కలెక్టర్ సిక్తా పట్నాయక్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా. వెంకట్ రెడ్డి, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, డిఆర్‌ఓ వైవి గణేష్, సోషల్ వెల్ఫేర్ డిడి నిర్మల, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పార్టీ ద్రోహులు ఉంటే వెళ్ళిపోవచ్చు

### డోర్నకల్ బిఆర్ఎస్ మండల నాయకుల హెచ్చరిక

డోర్నకల్ ఏప్రిల్ 05: మేజర్ న్యూస్ (సూర్య): డోర్నకల్ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో బారాస పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్ళే నమ్మక ద్రోహులు ఉంటే వెళ్ళిపోవచ్చు అని మండల పార్టీ అధ్యక్షులు నున్నా.రమణ అన్నారు. తమ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీ కి వేళ్ళేవారికి గేట్లు తెరిచే ఉంచి కండువాలు కప్పి త్వరగా చేర్చుకోవాలని ఇటువంటి నయవంచకులకు బిఆర్ఎస్ పార్టీ లో స్థానం లేదని మా పార్టిలోని డమ్మీ పదవిగాళ్ళు, డబుల్ యాక్షన్ నాయకులను మేము పొమ్మనేటట్లు లేదు వాళ్ళు బయటపడి పోయేట్లు లేదు ఏదొరకంగా మీరే తీసుకొని డోర్నకల్ నియోజకవర్గంలో మా పార్టీలో దరిద్రం పోగొట్టాలని కాంగ్రెస్ శ్రేణులకు హృదయపూర్వక మనవి చేస్తున్నామని తెలిపారు. గత పది సంవత్సరాలుగా పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పార్టీలో ఉండి పదవులు అనుభవించి ఇప్పుడు వెన్నుపోటు పొడిచే వాళ్ళు పార్టీ నుంచి వెళ్లిపోవడమే మంచిదని పార్టీ మారే నాయకులు బలమైనా నాయకులే అయితే, వారికీ ఓటు బ్యాంకు ఉంటే గత ఎన్నికలలో డిఎస్ రెడ్యా నాయక్ గారు ఎందుకు ఓడియరని పార్టీని నిలబెట్టాలంటే ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు చాలు...అవకాశవాద నాయకులు కాదని గుర్తించాలని తెలిపారు.

# సనాతన ధర్మాన్ని కాపాడు కోవాలి

### విశాఖ గాయత్రీ పీఠాధిపతి లలితాదేవి
### జూకల్ వెంకటేశ్వర స్వామి ధ్వజరోహణ
### విగ్రహ ప్రతిష్టాపన
### పాల్గొన్న ఎమ్మెల్సీ సిరికొండ
### మాజీ ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి



చిట్యాల, ఏప్రిల్ 5 మేజర్ న్యూస్: సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలని దైవ భక్తిని పెంపొందించుకోవాలని విశాఖ పట్నం గాయత్రి పీఠాధిపతి లలిత గాయత్రి మాతాజీ అన్నారు. శుక్రవారం మండలంలోని మండలం జూకల్ గ్రామంలో పోలోజు విజయలక్ష్మి సత్యనారాయణ దంపతులు, గ్రామస్తులం దరు కలిసి నిర్మించుకున్న శ్రీ వెంకటేశ్వర స్వా మి, శ్రీ సీతా రామాంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం అంగ రంగ వైభవంగా



జరిగింది. గత రెండు రోజులుగా దేవాలయంలో పేద పండితుల మంత్రోచ్చా రణ హోమాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గాయత్రి లలిత దేవి మాతాజీ మాట్లాడుతూ గ్రామంలో ఎంతో వైభవంగా ఆలయ నిర్మించుకోవడం అభినందనీయమని ప్రతి ఒక్కరు హిందూ ధర్మాన్ని కాపాడుకుంటే గ్రామాలలో మంచి జరుగుతుందని చెప్పారు. కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి అయోధ్య రాముని దేవాలయం గ్రామానికి తీసుకొచ్చుకు న్నారని హనుమాన్ సేవా సమితి అధ్యక్షులు రావుల సాయి రెడ్డి కృషితో గ్రా మంలో ఆధ్యాత్మిక వాతావరణం కనబడుతుందన్నారు. ధ్వజరోహణ కార్యక్ర మానికి, ఎమ్మెల్సీ సిరికొండ మధు సూదనాచారి, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డిలు వేరు వేరుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులందరికీ హనుమాన్ సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దొంతు రాంరెడ్డి, చాడ రాజిరెడ్డి, ఎంపిటిసి జంబుల తిరుపతి, మాజీ సర్పంచ్ పుట్టపాక మహేందర్, గుర్రం మహేందర్, సూర రాజేశ్వరరావు, నూనె రవీందర్, చాడా ఆనంద్ రెడ్డి, కుసుంబ రాజేశ్వరరావు, సూర శ్యామ్, సూర బాబురావు, తాటిపల్లి సత్యనారాయణ, రవీందర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా కొనసాగుతున్న మొరం దందా...!



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): అక్రమ మొరం దందా జోరుగా కొనసాగుతుంది. మొరం వ్యాపారులకు మూడు పువ్వులుగా ఆరు కాయలుగా తమ వ్యాపారం వర్ధిల్లుతోంది. కొంతమంది వ్యక్తులు జెసిబిల సహాయంతో అక్రమంగా తవ్వకాలను చేపడుతూ ట్రాక్టర్ల ద్వారా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. రాత్రింబవళ్లు మొరం దందా కొనసాగుతున్న చర్యలు చేపట్టాల్సిన సంబంధిత రెవెన్యూ అధికారులు తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని పలువురు బహటంగా ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళితే... మండలంలోని పాపయ్యపేట గ్రామ శివారులో ధర్మ తండా గ్రామంలో నడిమి తండా గ్రామ శివారులో ఉన్న గుట్టల వద్ద, అమృతండా





గ్రామ శివారు కోడిపుంజుల కుంటలో కొంతమంది జెసిబిలను తీసుకువచ్చి అక్రమంగా తవ్వకాలను చేపడుతూ ట్రాక్టర్ల ద్వారా మొరాన్ని తరలిస్తున్నారు. ట్రిప్పుకు రూ.800 నుండి రూ.1000 వరకు అమ్మకాలను చేపడుతూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ తతంగం గత కొద్ది రోజులుగా రాత్రింబవళ్లు యదేచ్చగా కొనసాగుతున్న సంబంధిత రెవెన్యూ అధికారులకు తెలిసినా తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు, తండావాసులు ఆరోపిస్తున్నారు. వెంటనే అక్రమ మొరం దందాను అరికట్టి గుట్టల వద్ద, కుంటలో అక్రమంగా తవ్వకాలు చేపట్టకుండా కాపాడాలని గ్రామస్తులు, తండావాసులు కోరుతున్నారు.